JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి I శుక్రవారం 26-12-2025
Medchal - Malkajgiri I Friday 26-12-2025
jayabherinews
సంపుటి : 02 I సంచిక : 210 I పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 210 I Pages : 8 I ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## ప్రజలందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుంది

- మొబైల్, ఇంటర్నెట్ వాడే దేశాల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది: ప్రధాని మోడీ



జయభేరి, లఖ్ నవూ, డిసెంబర్ 25 :

ప్రపంచం మొత్తం బ్రహ్మోస్ క్షిపణుల సామర్థ్యం చూసిందని ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు. ప్రజలందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుందని అన్నారు. వాజ్ పేయీ జయంతి సందర్భంగా లఖ్ నవూలో జాతీయ ప్రేరణ స్థల్ ప్రారంభం చేశారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ్,

...మిగతాది 2 లో

## మీపార్టీని బొంద పెడతాం


- నదీ జలాల హక్కులను కాపాడటం చేతకాని అసమర్థుడు అహంకారంతో మాట్లాడుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు
- సంస్కారం లేని నీచమైన రేవంత్ రెడ్డి ప్రవర్తనను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు
- శాసనసభతో పాటు జనసభలోనూ కాంగ్రెస్ పార్టీ జలద్రోహాన్ని ఎండగడతామన్నా కేటీఆర్




జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 25 :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి అహంకారంతో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోస్గిలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, 2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని అన్నారు. నీటి ద్రోహంపై సమాధానం చెప్పలేక ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. నదీ జలాల హక్కులను కాపాడటం చేతకాని అసమర్థుడు అహంకారంతో మాట్లాడుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి సొంత జిల్లానే

...మిగతాది 2 లో



## రేవంత్ స్కెచ్ లో కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా..

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 25:

ఈ నెల 29 నుంచి అసెంబ్లీ స్టార్ట్ అవుతుంది. నీళ్లా.. నిధులా..నియమకాలా, సంక్షేమ పథకాలా..ఆప్షన్ మీదే..ఏ అంశామైనా చర్చించేందుకు రెడీ అంటూ ఓపెన్ స్టేట్ మెంట్ ఇచ్చారు. ముఖాముఖి తేల్చుకుందాం రమ్మంటూ సవాల్ చేస్తున్నారు. అయితే అన్ని అంశాల కంటే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని రేవంత్ ప్రధాన అస్త్రంగా వాడుకునే అవకాశం ఉందట. అసెంబ్లీ వేదికగా ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని చర్చకు పెట్టి..బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా కార్నర్ చేయాలనేది రేవంత్ వ్యూహమంటున్నారు. సేమ్‌టైమ్ కేసీఆర్ సభకు వస్తే.. కృష్ణా జలాల ఎపిసోడ్‌కు కూడా అక్కడే ఫుల్ స్టాప్ పెట్టాలనేది రేవంత్ స్కెచ్‌అట. సభలు పెట్టి కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లే కంటే ముందే అసెంబ్లీకి రావాలంటూ సవాల్ చేస్తూ రేవంత్ కొత్త ఎత్తుగడ వేశారన్న చర్చ జరుగుతోంది. కృష్ణాజలాల అంశంతో పొలిటికల్‌గా యాక్టీవ్ కావాలని కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు. అందుకే నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌లో సభలకు రెడీ అవుతున్నారు. ఈ మీటింగ్‌లకు తాను స్వయంగా హాజరవుతానని..ఇక నుంచి ఐయామ్ ఆన్ ది ఫీల్ అంటూ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనం వల్లే తెలంగాణకు న్యాయంగా రావాల్సిన నీటి వాటా దక్కడం లేదన్న వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నారు. అయితే ఇంతలోపే అసెంబ్లీ సమావేశాలు పెట్టి..కేసీఆర్ సభకు రమ్మని సవాల్ చేస్తున్నారు రేవంత్. కేసీఆర్ అసెంబ్లీకి వెళ్తారా? లేదా? అసలు తెలంగాణకు నీటి వివాదాలు రావడానికి కేసీఆరే కారణమంటున్న రేవంత్..

...మిగతాది 2 లో

కృష్ణా జలాల విషయంలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన ఆరోపణలపై క్విక్‌గా రియాక్ట్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి. వెంటనే చిట్ చాట్ పేరుతో అన్ని అంశాలపై మాట్లాడిన సీఎం రేవంత్..ఏకంగా కొడంగల్ వేదికగా గులాబీ బాస్‌కు బిగ్ సవాల్ చేశారు.



## లిక్కర్ అమ్మకాలు అర్ధరాత్రి వరకు ఓ పెన్

జయభేరి, హైదరాబాద్:

న్యూ ఇయర్ వేళ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మద్యం విక్రయదారులు, వినియోగదారులకు ఊరట నిచ్చేలా... డిసెంబర్ 31వ తేదీన మద్యం విక్రయాల వేళలను పొడిగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక జీవోను జారీ చేసింది.ఎక్సైజ్ శాఖ ఉత్తర్వుల ప్రకారం... రాష్ట్రంలోని అన్ని వైన్ షాపులు డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి 12:00 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఇక బార్లు, క్లబ్బులు, టూరిజం ప్రాంతాల్లోని హోటళ్లు, అలాగే ప్రత్యేకంగా అనుమతి పొందిన ఈవెంట్ నిర్వాహకులకు రాత్రి ఒంటి గంట వరకు పని చేయడానికి అనుమతి ఉంటుంది.మరోవైపు న్యూ ఇయర్ వేళ హద్దుదాటి ప్రవర్తించే వారిపై పోలీస్ శాఖ నిఘా పెట్టనుంది. డిసెంబర్ 27వ తేదీ నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ కూడా ప్రత్యేక తనిఖీలు, డ్రైవ్స్ చేపట్టనుంది. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా వచ్చే మద్యం, నిషేధిత మాదకద్రవ్యాల అక్రమ రవాణాను..

2 లో



## కేసీఆర్ వల్లే నీటి కష్టాలు



2 లో

- రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్‌కు సానుభూతి రావాలని చెప్పి భూతులు తిడుతున్నారు
- రేవంత్ రెడ్డి భాషను సరి చేసుకోవాలని సూచించారు
- తెలంగాణకు కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందని కేసీఆర్ వల్లే
- తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతుంది.. బండి సంజయ్



## ఒడిశాలో భారీ ఎన్ కౌంటర్

- మృతుల్లో మావోయిస్టు కీలక నేత గణేశ్ ఉయికే..!
- ఒడిశా – చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్

- జయభేరి, చత్తీస్‌గఢ్, డిసెంబర్ 25 :

ఒడిశా – చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో గురువారం ఉదయం మావోయిస్టులకు, పోలీసులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఐదుగురు నక్సలైట్‌లలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు గణేశ్ ఉయికే మరణించారు. ఈ విషయాన్ని ఒడిశా పోలీసులు స్పష్టంచేశారు. గణేశ్ ఉయికే గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో పనిచేశారు. వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన.. మావోయిస్టుల బలం పెంచడం కోసం ఎంతో కృషిచేశారు. ఆయన తలపై రూ. 1.1 కోట్ల నుంచి రూ. 5 కోట్ల వరకు రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రంలో ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోగల కంధమాల్ జిల్లా బెల్ఘర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్మా అటవీ ప్రాంతంలో ఇవాళ ఉదయం మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించగా.. వారిలో కీలక నేత గణేశ్ ఉయికే కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారం మేరకు కోటగడ్‌లో స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ గాలింపు చర్యలు చేపట్టిందని పోలీసులు తెలిపారు. మొత్తం 23 టీమ్‌లు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయని, అందులో 20 స్పెషల్ ఆపరేషన్ టీమ్స్, రెండు సీఆర్‌పీఎఫ్ టీమ్స్,


...మిగతాది 2 లో

## కేంద్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం హామీ నెరవేర్చండి

- కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయండి
- సూక్ష్మ నీటి సాగు విస్తరణకు రూ.695 కోట్లు కేటాయించండి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరిన సీఎం చంద్రబాబు
- వ్యవసాయ రంగ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పలు వినతులు
- రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాలు వివరించిన సీఎం



2 లో



2 లో

## బంగ్లాదేశ్‌లో ఆగని గొడవలు

- జయభేరి, ఢాకా, డిసెంబర్ 25:

బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. ఉద్యమకారుల పేరుతో అల్లరి మూకలు అందరిపై దాడి చేసి, విధ్వంసం సృష్టించి తమ దారికి తెచ్చుకోవాలని అనుకుంటున్నాయి. అక్కడి మీడియా రంగం తీవ్రమైన ఒత్తిడికి గురవుతోంది. తాజాగా గ్లోబల్ టీవీ బంగ్లాదేశ్ న్యూస్ హెడ్, ప్రముఖ యాంకర్ నజ్నీన్ మున్నీ లక్ష్యంగా తీవ్రస్థాయిలో బెదిరింపులు రావడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. డిసెంబర్ 21, 2025న సుమారు 7 నుంచి 8 మంది యువకులు ఢాకాలోని గ్లోబల్ టీవీ కార్యాలయంలోకి చొరబడ్డారు. వారు యాజమాన్యాన్ని కలిసి, 48 గంటల్లోగా నజ్నీన్ మున్నీని తన పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆమెను తొలగించకపోతే, ఇటీవల బంగ్లాదేశ్‌లోని ప్రముఖ పత్రికలైన ప్రోథోమ్ అలో, ది డైలీ స్టార్ కార్యాలయాలను తగలబెట్టినట్లుగానే,

మొదటిపేజీ తరువాయి

## కేంద్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం హామీ నెరవేర్చండి

వ్యవసాయంఅనుబంధ రంగాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం, రైతుల ఆదాయాన్ని పెంపొందించేలా కేంద్రం మరింతగా సహకరించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డుతో సహా వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ పునర్విభజన చట్టం-2014, షెడ్యూల్ 13లో పేర్కొన్నట్టుగా రాష్ట్రంలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి రూ.2,585 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను వ్యవసాయ పరిశోధన, విద్య విభాగానికి సమర్పించినట్లు చెప్పారు.

**ఉత్తమ విధానాలతో వృద్ధి సాధించాం**

మరోవైపు రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి, అన్నదాతల సంక్షేమానికి తీసుకున్న చర్యలను, అనుసరిస్తున్న విధానాలను కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. వ్యవసాయంఅనుబంధ రంగాల్లో 10.70 శాతం వృద్ధి నమోదు చేసినట్టు తెలిపిన ముఖ్యమంత్రి... ఇందుకోసం పంచ సూత్రాల ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతుపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు.

వ్యవసాయాభివృద్ధికి సహకరించాలంటూ చేసిన వినతులివే..

అమరావతి పర్యటనలో భాగంగా సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి ఈ మేరకు వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి అగ్రికల్చర్ యూనివర్సిటీతో సహా సీఎం సమర్పించిన వినతి పత్రంలో అంశాలివే...

- పీఎం ఆర్కేవీవైపీడీఎంసీ పథకం కింద సూక్ష్మ సాగునీటి విస్తరణకు అదనంగా రూ.695 కోట్లు కేటాయించాలి.
- అరటి పంట రవాణాలో నష్టాలు తగ్గించేందుకు, మార్కెట్ యాక్సెస్ పెంచేందుకు రైల్వే వ్యాగన్ల ద్వారా అరటి రవాణాకు సబ్సిడీ కల్పించాలి.
- కొబ్బరి ఆధారిత పరిశ్రమల అభివృద్ధి కోసం రూ.200 కోట్ల అంచనా వ్యయంతో కొబ్బరి పార్క్ ఏర్పాటుకు అనుమతి.
- పట్టు పురుగుల పెంపకం షెడ్లకు 2025-26 నుంచి నిలిచిపోయిన 'వీబీ జీ రామ్ జీ' కింద సాయం.
- ప్రకృతి సాగులో శాస్త్రీయ పరిశోధనలకు ప్రాధాన్యత కల్పించాలి.
- పీఎంప్రణామ్ కింద నిధుల విడుదలను వేగవంతం చేయాలి.
- ఎన్ఎంఎన్ఎఫ్ 2026-27 సంవత్సరానికి 10,000 సహజ సాగు క్లస్టర్లకు అనుమతి ఇవ్వాలి. 2025-26లో మంజూరైన 5,000 క్లస్టర్ల నిర్వహణ ఖర్చులు కేంద్రం భరించాలి.
- రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది రైతులు సహజ సాగు అమలు చేస్తున్న నేపథ్యంలో, వచ్చే ఐదేళ్లలో 20,000 అదనపు క్లస్టర్ల కేటాయించాలి.
- ఆంధ్రప్రదేశ్‌ను సహజ సాగుకు జాతీయ వనరుల రాష్ట్రంగా ప్రకటించాలి.
- విజయవాడ, అమరావతిలో అత్యాధునిక ఆక్వా ల్యాబ్ ఏర్పాటు చేయాలి.
- పులికాట్ సరస్సు అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చాలి.
- ఆపరేషన్ గ్రీన్స్ కింద ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న రూ.19.05 కోట్ల నిధుల విడుదల చేయాలి.
- ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్లకు అనుమతులివ్వాలి.
- ఎన్ఐఎఫ్‌టీఈఎం ప్రాంతీయ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలి.
- ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 20 మిలియన్ కిలోల హెచ్డీ బర్లీ పొగాకు సేకరణకు రూ.150 కోట్ల సాయం చేయాలి.
- రాష్ట్రంలో మ్యాంగో బోర్డు, ఐసీఏఆర్ ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటుకు అనుమతివ్వాలి. ఎన్ఎఫ్‌డీబీ అమరావతికి తరలించాలి.
- పీఎంఎంఎస్‌వై కింద సబ్సిడీ 60 శాతానికి పెంచాలి.
- అమరావతిలో అఖిల భారత రొయ్యల సమాఖ్య ఏర్పాటు చేయాలి.

## మీపార్టీని బొంద పెడతాం

మోసం చేస్తున్నాడని ఆరోపించారు. అది చాలదన్నట్లుగా కేసీఆర్‌పై ఏది పడితే అది మాట్లాడుతున్నారని అన్నారు. సభ్యత, సంస్కారం లేని నీచమైన రేవంత్ రెడ్డి ప్రవర్తనను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. ప్రజలు ఛీకొడుతున్నా ఇంకా మారవా అని ఎద్దేవా చేశారు. శాసనసభతో పాటు జనసభలోనూ కాంగ్రెస్ పార్టీ జలద్రోహాన్ని ఎండగడతామని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో వందేళ్ల వరకు కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సందర్భం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## సాకారం అవుతుంది

అటల్ బిహారీ వాజ్ పేయీ విగ్రహాలు, విగ్రహాలతో పాటు మ్యూజియాన్ని, రూ.230 కోట్లతో 65 ఎకరాల్లో జాతీయ స్మారకం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా లఖ్ నవూలో మోడీ మాట్లాడుతూ.. బ్రహ్మోస్ క్షిపణులు లఖ్ నవూలోనే తయారవుతున్నాయని, లఖ్ నవూలో అతిపెద్ద డిఫెన్స్ కారిడార్ ఉందని తెలియజేశారు. మొబైల్, ఇంటర్నెట్ వాడే దేశాల్లో భారత్ అగ్రస్థానంలో ఉందని అన్నారు. భారత్ అతిపెద్ద మొబైల్ ఫోన్ల ఉత్పత్తి దేశంగా 11 ఏళ్లలో మారిందని, మొబైల్ ఫోన్లు ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంగా ఉందని ప్రశంసించారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ్, అటల్ బిహారీ వాజ్ పేయీ విగ్రహాలు, గొప్ప స్ఫూర్తినిస్తాయని, డిసెంబర్ 25న ఇద్దరు మహనీయులు జన్మించారని అన్నారు. భారత ఏకత్వానికి వాజ్ పేయీ, మదన్ మోహన్ మాలవీయ కృషి చేశారని, ప్రజల ప్రతి అడుగు జాతి నిర్మాణం దిశగా ఉండాలని ప్రేరణస్థల్ సందేశం ఇస్తుందని సూచించారు. నేతల విగ్రహాలు ఎంత ఎత్తు ఉన్నాయో.. వాటి వల్ల కలిగే ప్రేరణ అంత కంటే గొప్పదని, శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ కలల సాకారానికి సంకల్పం తీసుకోవాలని మోడీ కోరారు.

## బంగ్లాదేశ్‌లో ఆగని గొడవలు

గ్లోబల్ టీవీ ఆఫీసును కూడా తగలబెడతామని హెచ్చరించారు. ఈ బెదిరింపులకు పాల్పడిన యువకులు తమను తాము వివక్ష వ్యతిరేక విద్యార్థి ఉద్యమం సభ్యులుగా చెప్పుకున్నారు. నజ్నిన్ మున్నీ మాజీ ప్రధాని షేక్ హసీనా మద్దతుదారుగా ఉన్నారని ఆమె తన పదవిలో కొనసాగడానికి వీల్లేదని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల హత్యకు గురైన షరీఫ్ ఉస్మాన్ హాదీ మరణవార్తను ఛానెల్ సరిగ్గా కవర్ చేయలేదని, వార్తల్లో పక్షపాతం చూపిందని వారు మండిపడ్డారు. ఈ ఘటనపై నజ్నిన్ మున్నీ ఫేస్‌బుక్ వేదికగా స్పందించారు. తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేశారు. జర్నలిస్టుల స్వేచ్ఛను అణచివేయడానికి, వారిని భయపెట్టడానికి జరుగుతున్న కుట్రలో భాగంగానే ఈ బెదిరింపులు వస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఛానెల్ మేనేజింగ్ డైరెక్టర్ అహ్మద్ హొస్సేన్ కూడా ఆమెను తొలగించే డిమాండ్‌ను తిరస్కరించారు, ఆమె రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నారని వారు మద్దతుగా నిలిచారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా ప్రస్తుతం ఆమెను విధులకు రావొద్దని యాజమాన్యం సూచించింది. షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయినప్పటి నుండి బంగ్లాదేశ్‌లో పత్రికా స్వేచ్ఛ ప్రశ్నార్థకంగా మారింది. అవామీ లీగ్ మద్దతుదారులుగా ముద్రవేసి జర్నలిస్టులపై దాడులు చేయడం, మీడియా కార్యాలయాలకు నిప్పు పెట్టడం నిత్యకృత్యంగా మారింది. కేవలం 15 రోజుల్లోనే మీడియాపై దాడులు తీవ్రమయ్యాయని, ఇది స్వతంత్ర జర్నలిజాన్ని గొంతు నొక్కడమేనని అంతర్జాతీయ పత్రికా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో జర్నలిస్టుల భద్రత గాలిలో దీపంగా మారింది. నజ్నిన్ మున్నీకి వచ్చిన బెదిరింపులు అక్కడి మీడియా ఎదుర్కొంటున్న తీవ్రమైన సంక్షోభానికి నిదర్శనంగా మారాయి.

## ఒడిశాలో భారీ ఎన్ కౌంటర్

ఒక బీఎస్ఎఫ్ టీమ్ ఉన్నాయని చెప్పారు. ఈ కూంబింగ్ ఆపరేషన్ సందర్భంగా ఎదురుపడిన మావోయిస్టులతో ఎదురుకాల్పులు జరిగాయని భద్రతా బలగాలు వెల్లడించాయి. కాల్పుల్లో మొత్తం ఐదుగురు మావోయిస్టులు మృతిచెందగా.. వారిలో గణేశ్ ఉయికే తోపాటు రాయగఢ్ ఏరియా కమిటీ సభ్యుడు బారి అలియాస్ రాకేష్, మరో మావోయిస్ట్ అమృత్‌గా గుర్తించారు. మిగతా ఇద్దరిని గుర్తించాల్సి ఉందన్నారు. ఘటనా స్థలంలో మావోయిస్టుల నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గణేశ్ ఉయికే తలపై రూ.1.1 కోట్ల రివార్డు ఉండగా.. బారి తలపై రూ.22 లక్షలు, అమృత్ తలపై రూ.1.65 లక్షల రివార్డు ఉందని పేర్కొన్నారు. గణేశ్ ఉయికే నల్లగొండ జిల్లా పుల్లెంలకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

# మామూళ్ల మత్తులో మైనింగ్, రెవెన్యూ శాఖలు!

**రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేరుతో తన అనుచర వర్గం పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో మట్టి దందాకు తెర లేపుతోంది. అధికార పార్టీ మాదే మంత్రి మావాడే నంటూ పగలు రాత్రి అని తేడా లేకుండా ప్రభుత్వ భూములు, గుట్టలను ధ్వంసం చేస్తూ అడ్డగోలుగా భారీ హిటాచీలతో గోతులు తీసి టిప్పర్ల ద్వారా మట్టి సరఫరా చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కోట్లు వెనకేసుకుంటున్నారు. రాత్రుళ్ళు టిప్పర్లు, పగలు ట్రాక్టర్లు రోడ్ల నిండా హంగామా చేస్తున్నాయి. అడిగిన అధికారులకు మంత్రి మావాడే అంటూ జవాబిస్తూ జాతీయ రహదారి నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇళ్ళ పేరుతో తమకు నచ్చినట్లు మట్టిని తరలిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇతరులకు మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.**

**జయభేరి, మహబూబ్ నగర్, డిసెంబర్ 25:**



నిబంధనల ప్రకారం మైనింగ్ రెవెన్యూ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలి కానీ అధికార పార్టీ అండ దండ పుష్కలంగా ఉందంటూ కొంతమంది మండల, జిల్లా స్థాయి అధికారులతో లోపాయికారి ఒప్పందాలు చేసుకొని కాంగ్రెస్ ఖద్దరు నేతలు పగలు రాత్రి అని తేడా లేకుండా మట్టి తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దగ్గర్లోని ఇతర రైతుల పంట పొలాల గుండా అక్రమంగా ప్రయాణిస్తూ ప్రశ్నించిన వారిని టిప్పర్ తో తొక్కిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ తమ వెనకాల మంత్రి అండదండలు ఉన్నాయంటూ ఇతర పార్టీ లీడర్లను కూడా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ మధ్య జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ పోటీ చేసి అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి గోరంగా పరాజయం పాలైనట్లు అందుకు ప్రధాన కారణం అక్రమ మట్టి తరలింపు, అహంకారం, దౌర్జన్యాలేనని బాహాటంగా చర్చించుకుంటున్నారు. అయినప్పటికీ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఇలాంటివారిని ప్రోత్సహిస్తున్నారా అని సామాన్యులు ముక్కున వేలేసుకుంటున్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ భూములు, గుట్టలు ధ్వంసం అవుతున్న సంబంధిత మండలాల రెవెన్యూ అధికారులు జిల్లా మైనింగ్ శాఖ అధికారులు పోలీసు అధికారులు సైతం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం వెనక అవినీతి ముడుపుల మతలబు ఉందని చర్చ జరుగుతుంది. తెలకపల్లి మండలం రామగిరి గుట్టలు, తూడుకుర్తి గ్రామంలోని ఎర్రగుట్టలు, గన్యాకుల గ్రామంలోని గుట్టలు, పెద్దకొత్తపల్లి మండల పరిసరాల్లోని కుమ్మరి గుట్టలు, కోడేర్ ఇతర ప్రాంతాల్లో సహజ సిద్ధంగా ఏర్పడిన భారీ కొండలను సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు ధ్వంసం చేసి మట్టి దందాకు తెర లేపారు. నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు ఒక్కో ప్రాంతంలో గుట్టలను తవ్వుకోవడం కోసం తెర వెనక ధర నిర్ణయించి భారీ మొత్తంలో ముడుపులు అందుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా ప్రాంతావాసులు తరచూ రెవెన్యూ పోలీస్ మైనింగ్ శాఖ అధికారులకు ఫిర్యాదులు అందినా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలించడం కోసం రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు ఇతర ప్రైవేటు వ్యక్తుల చేత అద్దె పద్ధతిన టిప్పర్లను కూడా ఏర్పాటు చేసుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే ఒక సామాన్యుడు ట్రాక్టర్ మట్టి తీసేందుకు ప్రయత్నించినా వెంటనే వాలిపోయే రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ అధికారులు భారీ స్థాయిలో హిటాచిలతో పెద్ద మొత్తంలో గోతులు తీసినా ఎందుకు స్పందించడం లేదో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులుతోంది. మట్టి మాఫియా చెప్తున్నట్లుగా ఇందుకు నిజంగానే మంత్రి అండగా నిలిచాడా అన్న అనుమానాలు లేకపోలేదు. బిఆర్ఎస్ నేతల అవినీతి అక్రమాలు ఆగడాలను విసిగి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిన ప్రజలకు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమైన నేతల అనుచరులు చేస్తున్న అరాచకాలు భంగపాటుకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మట్టి దందాల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతో పాటు వాతావరణ సమతుల్యత దెబ్బతిని భారీ వృక్షాలు నేలకూలి ఇతర జీవరాసులు కూడా మృత్యువాత పడే ప్రమాదం లేకపోలేదని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయా గ్రామ పంచాయతీలు పరిపాలన పగ్గాలు చేతబట్టిన నేపథ్యంలో ఇప్పటికైనా ఈ అక్రమాలకు కళ్లెం పడుతుందా వేచి చూడాలి.

## అసెంబ్లీకి వస్తారా..

పార్టీ ఆఫీసుల్లో కూర్చొని మాట్లాడటం కాదు..దమ్ముంటే అసెంబ్లీకి రావాలంటూ ఛాలెంజ్ విసురుతున్నారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వెళ్తారా లేదా అన్నది డౌటే. ఎందుకంటే ఆయన ప్రతిపక్షంలోకి వచ్చినప్పటి నుంచి ఏ చర్చలో పాల్గొన్న సందర్భాలు లేవు. తెలంగాణ భవన్‌లో లేకపోతే ఫాంహౌస్‌లో నేతలను ఉద్దేశించి మాట్లాడటమో..ప్రెస్‌మీట్ పెట్టడమో తప్ప.. అసెంబ్లీ వేదికగా అపోజిషన్ లీడర్‌గా ఏ అంశాన్ని ప్రస్తావించలేదు కేసీఆర్. ఇదే అస్త్రంగా మల్చుకుని కేసీఆర్‌ను సభకు రప్పించేందుకు మరోసారి గేమ్ స్టార్ట్ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ముఖ్యమంత్రి ముందు నుంచి పదే పదే ప్రస్తావిస్తున్న అంశం ఒకే ఒక్కటి. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని. ఎన్ని సార్లు సవాల్ చేసినా..రేవంత్ మాటలను కేసీఆర్ పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించలేదు. కేటీఆర్, హరీశ్‌తోనే కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల ప్రశ్నలకు సమాధానం చెప్పించారు కేసీఆర్. అయితే రేవంత్ మొత్తం కేసీఆర్ లేవనెత్తిన కృష్ణా జలాల అంశంలో ఆయన చేతనే చేత సమాధానం చెప్పించాలనే ఎత్తుగడ వేస్తున్నట్లు టాక్. అసెంబ్లీ వేదికగా రేవంత్ వర్సెస్ కేసీఆర్ అన్నట్లుగా చర్చ జరగాలనేది సీఎం స్కెచ్ అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే టాపిక్ ఏదైనా చర్చకు రెడీ అంటూ రేవంత్ సవాల్ విసురుతున్నారని అంటున్నారు. అల్టిమేట్‌గా కేసీఆర్‌ను సభకు రప్పించాలన్నది రేవంత్ మైండ్ గేమ్ అన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ రేవంత్ సవాల్‌ను స్వీకరించి కేసీఆర్ సభకు వస్తే..ముందు ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని చర్చకు పెట్టే ప్లాన్ చేస్తున్నారట. కృష్ణావాటర్ విషయంలో కేసీఆర్ కేంద్రం దగ్గర ఒప్పుకున్న అంశాలను ఎక్స్‌పోజ్ చేస్తూ..తెలంగాణకు నీటి వాటాలు దక్కకుండా చేశారని వివరించాలని అనుకుంటున్నారట. మరి రేవంత్ సవాల్‌ను స్వీకరించి కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా లేక ఎప్పటిలాగే లైట్ తీసుకుంటారా అనేది వేచి చూడాలి.

## కేసీఆర్ వల్లే నీటి కష్టాలు

కృష్ణా జలాల విషయంలో చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు కేసీఆర్ ద్రోహం చేశారని బండి సంజయ్ ఆరోపించారు. ఆయన నుంచి ముడుపులు అందుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్‌కు సానుభూతి రావాలని చెప్పి భూతులు తిడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష బాగాలేదని అంటున్నారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్‌లో మాట్లాడిన బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. కోస్గీ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ తెలంగాణలో దుమరాన్ని రేపుతున్నాయి. ఆయన కేసీఆర్, కేసీఆర్ కుటుంబంపై వాడిన భాష అభ్యంతరకరంగా ఉందని అన్ని పార్టీల నేతలు కామెంట్స్ చేస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ నేతలు తీవ్రంగా తప్పుపడుతున్నారు. బండి సంజయ్ మాట్లాడుత... రేవంత్ రెడ్డి భాష సరిగా లేదని అన్నారు. గతంలో కేసీఆర్ కూడా ఇలాంటి భాష మాట్లాడి వ్యతిరేకత తెచ్చుకున్నారని అన్నారు. అప్పట్లో కూడా ఆయన భాషపై తాను అభ్యంతరం వ్యక్తం చేశానని అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా భాషను సరి చేసుకోవాలని సూచించారు. కృష్ణా జలాలపై మాట్లాడే అర్హత కేసీఆర్‌కు లేదన్నారు బండి సంజయ్. తెలంగాణకు కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందని కేసీఆర్ వల్లే అన్నారు. చంద్రబాబుతో కలిసి తీరని ద్రోహం చేశారని అన్నారు. 570 టీఎంసీలు రావాల్సి ఉంటే 299 టీఎంసీలకే అంగీకరించి గొంతుకోశారని అన్నారు. దీని కోసం చంద్రబాబు నుంచి ముడుపు తీసుకున్నారని మండిపడ్డారు. ఇప్పుడు మరోసారి ప్రజలను మోసం చేయడానికి కృష్ణా జలాలను ఎంచుకున్నారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతుందని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. దీంతో నేతలంతా తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. పడిపోతున్న తన పార్టీని, బీఆర్ఎస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డి బూతులు తిడుతున్నారని అన్నారు. దీని వల్ల కేసీఆర్‌కు సానుభూతి వస్తుందని అన్నారు. అందుకే రెండు పార్టీలు కుమ్మక్కై ఇలాంటి నాటకాలు ఆడుతున్నాయని అన్నారు.

## లిక్కర్ అమ్మకాలు

అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా ఎక్కడిక్కడ సోదాలు చేపట్టనుంది. ముఖ్యంగా డిసెంబర్ 30, 31 తేదీలలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. సిటీలోనే కాకుండా... చెక్ పోస్టుల వద్ద కూడా నిఘా పెంచనుంది. ఇక నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా సృష్టిస్తూ, హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీసులు హెచ్చరించారు. తాగి వాహనాలు నడిపే వారిపై బుధవారం నుంచి న్యూ ఇయర్ రోజు వరకు నగరవ్యాప్తంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు నగర సీపీ సజ్జనార్ వివరాలను వెల్లడించారు. క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. హాట్ స్పాట్లు, గతంలో నేరాలు జరిగిన ప్రాంతాల్లో సిబ్బందిని మోహరించాలని, పాత నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. డిసెంబరు 31 రాత్రి నగరవ్యాప్తంగా 100 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని సీపీ తెలిపారు. ఇందుకోసం 7 ప్లాటూన్ల అదనపు బలగాలను రంగంలోకి దించుతున్నామన్నారు. కొత్త సంవత్సరం జోష్‌లో మోతాదు మించి తాగి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడితే వాహన సీజ్‌తో పాటు రూ.10 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.



## రికార్డుల వేటలో ప్లాటినం

పసిడి ప్రియులకు బంగారం ధరలు షాక్ ఇస్తుంటే, ప్లాటినం ఏకంగా రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తోంది. ట్రేడింగ్‌లో ప్లాటినం ధర ఒకానొక దశలో ఔన్స్‌కు \$2,378 అనే చారిత్రాత్మక గరిష్ట స్థాయిని చేరుకుంది. ఈ ఏడాది ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్లాటినం ఏకంగా 162% పెరగడం విశేషం. 1987 తర్వాత ప్లాటినం ధరలో ఇంతటి భారీ వార్షిక పెరుగుదల నమోదు కావడం ఇదే తొలిసారి. రికార్డుల వేటలో ప్లాటినం.. 2025లో బంగారం కంటే రెట్టింపు లాభఅంతర్జాతీయ ఉద్రిక్తతలు: ముఖ్యంగా అమెరికావెనిజులా మధ్య పెరుగుతున్న భౌగోళిక ఉద్రిక్తతలు ఇన్వెస్టర్లను సురక్షితమైన పెట్టుబడిగా భావించే విలువైన లోహాల వైపు మళ్ళించాయిఅమెరికా ఫెడరల్ రిజర్వ్ వచ్చే ఏడాది వడ్డీ రేట్లను మరింత తగ్గించవచ్చనే అంచనాలతో డాలర్ విలువ పడిపోవడం ప్లాటినం ధరలకు కలిసొచ్చింది. త: ప్రపంచంలోనే అతిపెద్ద ప్లాటినం ఉత్పత్తి దేశమైన దక్షిణాఫ్రికాలో మైనింగ్ సమస్యల వల్ల వరుసగా మూడో ఏడాది కూడా ఉత్పత్తిలో లోటు కనిపిస్తోంది.

వాహన రంగంలో డిమాండ్: పెట్రోల్, డీజిల్ కార్లపై ఐరోపా సమాఖ్య (EU) 2035 నాటికి విధించాలనుకున్న నిషేధాన్ని సవరించడంతో, పొల్యూషన్ కంట్రోల్ కోసం ఉపయోగించే ప్లాటినంకు మళ్ళీ డిమాండ్ పెరిగింది. సాధారణంగా అందరూ బంగారం పైనే దృష్టి పెడతారు. కానీ 2025లో ప్లాటినం రాబడి బంగారాన్ని మించిపోయింది. గోల్డ్: ఈ ఏడాది 80% పెరిగింది.

సిల్వర్: అక్టోబర్‌లో వచ్చిన షార్ట్ స్క్వీజ్ వల్ల 150% లాభపడింది. ప్లాటినం: అన్నింటినీ వెనక్కి నెట్టి 162% వృద్ధితో కింగ్‌లా నిలిచింది. మరోవైపు పల్లాడియం ధర కూడా ఈ ఏడాది 121% పెరిగి, మూడేళ్ల గరిష్టమైన \$2,022కి చేరుకుంది. అమెరికా అధ్యక్షుడి కఠిన వాణిజ్య విధానాలు, ఇతర దేశాలపై ఆంక్షల హెచ్చరికల నేపథ్యంలో విలువైన లోహాల ధరల జోరు ఇప్పుడప్పుడే తగ్గేలా కనిపించడం లేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# భారీగా తరలివచ్చిన భక్తులు

**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 25:**



తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి క్షేత్రం భక్తజన సంద్రమైంది. విద్యాసంస్థలకు వరుస సెలవులు ఉండడంతో గురువారం స్వామి,అమ్మవార్ల దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివస్తున్నారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కొండపైన,కొండ కింద పలు ప్రాంతాల్లో ఎటు చూసినా భక్తుల రద్దీ కనిపించింది. స్వామి వారి దర్శన క్యూలైన్లు, ప్రసాద విక్రయ కేంద్రాలు, గదుల విచారణ కార్యాలయం, టికెట్ల విక్రయ కేంద్రాలు, పార్కింగ్,బస్టాండ్, పుష్కరిణి, తలనీలాలు సమర్పించే కేంద్రం,శ్రీ సత్యనారాయణ వ్రత మండపంలో భక్తులు సందడి చేశారు. అశేషంగా తరలివచ్చిన భక్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్ర,శని,ఆదివారాలు భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది.కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డులో వాహనాలు భారీగా బారులు తీరడంతో కొండపైకి వెళ్లేందుకు దాదాపు గంటకుపైగా సమయం పట్టింది.

**యాదగిరీశుడికి నిత్యపూజలు..**

శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి నిత్యపూజలు కొనసాగుతున్నాయి. గురువారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను



శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం,నిత్యకల్యాణం,నిత్య బ్రహ్మోత్సవం,వెండి జోడి సేవ, స్వర్ణ పుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**శ్రీ నారసింహుడి నిత్యరాబడి..**

శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి నిత్యరాబడిలో భాగంగా గురువారం రూ.68,97,437 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.2,05,500, బ్రేక్ దర్శనం ద్వారా రూ.7,67,700, వీఐపీ దర్శనం ద్వారా రూ.16,50,000, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.7,20,500, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.1,29,716, ప్రసాద విక్రయం ద్వారా రూ.24,00,730, కల్యాణకట్ట ద్వారా రూ.75,000తో పాటు వివిధ శాఖలు,పాతగుట్ట ఆలయం ద్వారా ఆలయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి 101వ జయంతి వేడుకలు

- అటల్జి భారత ప్రధానిగా 5 సంవత్సరాల పదవి కాలంలో 16 వేల కిలోమీటర్ల హైవేల నిర్మాణం
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాలయ్య

**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 25 :**



అటల్ బిహారీ చేసిన సేవలు మరువలేనివి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మాట్లాడుతూ; అటల్ బిహారీ వాజ్పేయి పేరు చెప్పగానే ప్రపంచ దేశాలలో ఉన్న అందరి ముఖంపై చిరునవ్వు కనిపిస్తుంది ఎందుకంటే ప్రతిపక్షాలను సైతం తన యొక్క వాక్చాతుర్యంతో ఆకట్టుకున్న మహనీయుడు అటల్జీ, జవహర్లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పటి నుండి 2009వ సంవత్సరం వరకు సుమారు 4 దశాబ్దాల కాలం పాటు ఉత్తమ పార్లమెంటేరియన్ గా భారత దేశానికి ఎన్నో చిరస్మరణీయమైన సేవలను అందించిన దార్శనికుడు అలాగే భారతదేశం న్యూక్లియర్ దేశంగా ఎదగడానికి ఆనాడు 1998 సంవత్సరంలో పోక్రాన్ అనుపరీక్షలు నిర్వహించి ప్రత్యర్థులకు చమటలు పట్టించిన నేతగా అటల్జి చరిత్ర పుటలలో చిరస్థాయిగా మిగిలిపోయారు అలాగే ఇవాళ దేశవ్యాప్తంగా గ్రామాల నుండి పట్టణాలకు రోడ్డు కనెక్టివిటీ కొరకై ప్రధానమంత్రి గ్రామ సడన్ యోజనకు పురుడు పోసిన అమరుడు అటల్జి కావున ప్రతి ఒక్క భారత పౌరుడు అటల్జీ బాటలో నడుస్తూ వారి యొక్క ఆశలను సాధించాల్సిందిగా అందే బాబయ్య కోరడం జరిగింది. అటల్జీ జయంతిని పురస్కరించుకొని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న పేషెంట్లకు బ్రెడ్డు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కందూరి మనోహర్ రెడ్డి, మల్చలం మురళి, చెట్ల వెంకటేష్, వంశీకృష్ణ, అశోక్, మఠం ఋషికేష్, శ్రీనివాస్ చారి, ప్రవీణ్, జె నరసింహ, రామకృష్ణ, శివ శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# కారులో దంపతుల ఘర్షణ.. భర్త దాడితో భార్య మృతి

**జయభేరి, మియాపూర్:**

బంధువుల ఇంటికి కారులో వెళ్తున్న సమయంలో భార్యాభర్తల మధ్య జరిగిన గొడవ విషాదాంతంగా మారింది. భర్త చేసిన దాడిలో భార్య మృతి చెందిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కొంచెపు రారాజు, విజయలక్ష్మి దంపతులకు 14 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంతకాలంగా రారాజు మద్యానికి బానిస కావడంతో భార్యాభర్తల మధ్య తరచూ విభేదాలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇద్దరూ కారులో బంధువుల ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో మాటల తగాదా తీవ్రస్థాయికి చేరింది. ఆగ్రహానికి లోనైన భర్త విజయలక్ష్మిపై చేయి చేసుకున్నాడు. దాడి తీవ్రతకు ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లింది. వెంటనే భర్త ఆమెను సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రామిసరీ నోట్లపై నగదు ఇస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**జయభేరి, గాజువాక:**



ప్రామిసరీ నోట్లు, చెక్కులు తీసుకుని నగదు ఇస్తానని నమ్మబలికిన వ్యక్తి డబ్బులు ఇవ్వకపోగా బెదిరిస్తుండడంతో బాధితుడు దువ్వాడ పోలీసులని ఆశ్రయించాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గాజువాక మండలం వడ్లపూడి గ్రామం, అప్పికొండ కాలనీకి చెందిన తైనాల నారాయణరావు అతని యొక్క అవసరాల నిమిత్తం తన సోదరి వర్రే వరలక్ష్మి వద్ద సుమారు 9 ఏళ్ల క్రితం పూడి ఆనంద్ మరికొందరు చీటీలు వేశారు. కొన్ని కారణాల వల్ల వరలక్ష్మి చీటీలు సొమ్ము పలువురు వ్యక్తులకి ఇవ్వలేకపోయింది. ఈ సమయంలో పూడి ఆనంద్ చీటీ నడవాలంటే సహాయం చేస్తానని వరలక్ష్మిని నమ్మించి తనకు ఐదుగురు ఉద్యోగస్తులతో షూరిటీగా ఒక్కకరు రెండేసి ప్రోమిస్సోరీ నోట్స్ మరియు రెండేసి చెక్కులు ఇస్తే రూ.30,00,000 అప్పుగా ఇస్తానని నమ్మబలికాడు. దీంతో నారాయణరావుతో సహా మరో నలుగురు పూడి ఆనంద్ కు ఒక్కొక్కరు రెండేసి ప్రోమిస్సోరి నోట్స్ మరియు రెండేసి చెక్కులు ఇవ్వడం జరిగిందని ఆ ప్రోమిస్సోరీ నోట్స్, చెక్కులు తీసుకున్న తరువాత ఆనంద్ తన సోదరి వర్రె వరలక్ష్మికి రూ.30,00,000 ఇవ్వకుండా మోసం చేశాడని తెలిపారు. అంతేగాక ఆనంద్ తన వద్ద ఉన్న చెక్కులు, ప్రామిసరీ నోట్స్ ఇవ్వాలంటే తనకి రూ.3,00,000 ఇవ్వాలని ఆనంద్ డిమాండ్ చేసాడని నారాయణరావు పెద్దల సమక్షంలో రూ.1,25,000లు ఇవ్వడానికి ఒప్పందం చేసుకుని చెల్లించాడని . కాగా, ఆ డబ్బులు తీసుకొని 2 ప్రోమిస్సోరి నోట్స్ మరియు రెండు చెక్కులని ఇవ్వకుండా ఒక ప్రోమిస్సోరీ నోట్, రెండు చెక్కులు మాత్రమే ఇచ్చి ఒక ప్రోమిస్సోరి నోటు దురుద్దేశ్యంతో ఆనంద్ తన వద్దే ఉంచుకున్నాడని గత కొంత కాలంగా ఆనంద్ తన వద్ద ఉన్న ప్రామిసరీ నోటుతో మళ్లీ డబ్బులు కావాలంటూ ఒత్తిడి తీసుకుని వస్తుండడం, ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులని బెదిరిస్తూ ఉండడంతో బాధితుడు నారాయణరావు దువ్వాడ పోలీసులకి పూడి ఆనంద్ పై ఫిర్యాదు చేశాడని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దువ్వాడ పోలీసులు తెలిపారు.

# హాస్టల్ ముందు పార్కింగ్ ఘర్షణ

**జయభేరి, హైదరాబాద్:**

కేపి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలో హాస్టల్ నిర్వాహకులు రోజురోజుకు పేట్రేగిపోతున్నారు. గత రాత్రి రోడ్ నెంబర్ 5 లో పార్కింగ్ విషయంలో ఘర్షణ చోటు చేసుకోగా అది కాస్త కొట్లాటకు దారితీసింది. స్థానికంగా ఉండే ఓ హాస్టల్ యజమాని అతని తనయుడు వ్యవహారం స్థానికులను భయభ్రాంతులకు గురి చేసేలా ఉందని స్థానికులు వాపోయారు. హాస్టల్ ఎదురుగా పార్కింగ్ విషయంలో గొడవ తలెత్తడంతో హాస్టల్లో నివాసముండే వారిని తీసుకొని వచ్చి అర్ధరాత్రి ఒంటిగంట వరకు గల్లీలో మొత్తం భయానక వాతావరణంలో సృష్టించారని స్థానికులు తెలిపారు. ఇంత జరుగుతున్న వీరిపైన పోలీసులు చర్యలు చేపట్టడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా ఇదే పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటిముందు పార్కింగ్ చేయవద్దు అని చెప్పినందుకు ఓ కుటుంబాన్ని చితకబాదిన ఘటన మరువకముందే ఇలాంటివి రోజు జరుగుతూనే ఉన్నాయి. రేపు రాబోయే న్యూ ఇయర్ వేడుకలలో ఇలాంటి ఘటనలు మరిన్ని జరిగే అవకాశం ఉందని దీనిపైన సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**జయభేరి, ఘట్కేసర్ :**

ఎల్బీనగర్ జోన్ ఘట్కేసర్ మున్సిపల్ సర్కిల్ గురుకుల్ కళాశాల గ్రౌండ్లో మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘట్కేసర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 ను స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. యువతను శారీరకంగా, మానసిక బలంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. తెలంగాణ రాష్ట్రం క్రీడల్లో ప్రపంచంలోనే నంబర్ వన్గా నిలవాలి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున ముగ్గుల పోటీలను నిర్వహించనున్నాం. ప్రజలు నన్ను మూడు సార్లు గెలిపించారు. ఎంపీగా, మంత్రిగా సేవ చేసే అవకాశం ఇచ్చారు. వారి రుణం తీర్చుకోవడమే నా బాధ్యత. క్రిస్మస్, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంతోషానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని మల్లారెడ్డి హామీ ఇచ్చారు. ఈ టోర్నమెంట్లో భారీ సంఖ్యలో యువత పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, క్రీడాకారులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా బీజేపీ లో భగ్గుమన్న విభేదాలు

**జయభేరి, నల్గొండ డిసెంబర్ 25 :**

లో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో బీజేపీ నేత పిల్లి రామరాజుపై ఓ వర్గం దాడి చేసింది. దాంతో జిల్లా అధ్యక్షుడు వర్షిత్రెడ్డిపై మరో వర్గం దాడికి పాల్పడింది.ఈ ఘర్షణ గురించి తెలిసి బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అదేవిధంగా పోలీసులు కూడా అక్కడ భారీగా మోహరించారు. మరోవైపు ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్ల కెమెరాలను కొందరు నేతలు లాక్కుని డేటాను డిలీట్ చేశారు. అందుకు నిరసనగా జర్నలిస్టులు బీజేపీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఈ క్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పడంతో జర్నలిస్టులు ఆందోళన విరమించారు.



# మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**జయభేరి, సైదాపూర్ :**

2026 జనవరి 5, 6, 7 తేదీలలో వరంగల్ లో జరిగే PDSU తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలని PDSU కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో PDSU జిల్లా కోశాధికారి కొయ్యడ రాకేష్, జిల్లా నాయకులు సాయికృష్ణ, రాజేష్, కౌశిక్, మణితేజ, చందు, మౌనిక, స్వప్న, శిరీష, ప్రియాంక, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 25:**

యాదగిరిగుట్ట పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం క్రిస్మస్ వేడుకల సందర్భంగా యాదగిరిపల్లి చర్చిలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే,జిల్లా డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని మతాల సంక్షేమం కోసం ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పడుతుందని, క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ నేతలు గుండ్లపల్లి భరత్ గౌడ్,మిట్ట రాంచందర్, ఆరే రాంచందర్, గుడ్ల నరేష్, బిట్లు హరీష్, బాలయ్య, సలామ్, బాస్కర్, మధు, చర్చి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న వంగపల్లి గ్రామంలో టెన్నిస్ బాల్ క్రికెట్ క్రీడోత్సవాలు



**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 25:**

యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో ఈనెల 30న టెన్నిస్ బాల్ క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు కేసరి యూత్ సభ్యులు తెలిపారు. గురువారం వంగపల్లి గ్రామంలోని కేసరి యూత్ క్లబ్ భవన్లో సంఘం అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వంగపల్లి గ్రామ సర్పంచ్ ఒగ్గు రవళి రాణాప్రతాప్, ఉప సర్పంచ్ చిన్నం మల్లయ్య,యూత్ సభ్యులు పాల్గొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బైండ్ల సూర్యకళారాములు జ్ఞాపకార్థం క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రూ.1500 ఫీజు చెల్లించి ఎంట్రీ చేసుకోవాలని, ఈనెల 29 లోపు సాయంత్రం 5 గంటలలోగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో Sk సయ్యద్,కానుగు సాయిరాం,మంగళగిరి నరేష్, విజయ్,సాయి,బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్లివానిపాలెం క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న సర్పంచ్ గొర్లి



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలంలో గొర్లివానిపాలెం గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొర్లి గోపి అమ్మలుతో పాటు వార్డు నెంబర్ పైల అప్పారావు, పోలిరెడ్డి వెంకటరావు మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక. మతాలకు అతీతంగా అందరం కలిసి పండుగలు జరుపుకోవడమే మన గ్రామ సంస్కృతని ఇలాంటి వేడుకలతో గ్రామంలో ఐక్యత మరింత బలపడుతుంది అని తెలిపారు.

# బీజేపీ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**జయభేరి, రంగారెడ్డి:**

శేరిలింగంపల్లి నియోజక వర్గం వివేకానంద నగర్ డివిజన్ సుమిత్ర నగర్ లోని కనకదుర్గ ఆలయం వద్ద బిజెపి వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ వంశీ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 101 అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్రజల్లో ఎక్కువ శాతం విటమిన్ లోపంతో పాటు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వాటిని దృష్టిలో ఉంచుకొని ఉచితంగా వైద్యం అందించాలని ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన వెల్లడించారు. ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన ఈ ఉచిత మెడికల్ క్యాంప్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందని అన్నారు. ఇప్పటివరకు సుమారు 200 మంది పైగా స్థానిక కాలనీవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని ప్రతి ఒక్కరు ఈ క్యాంపును ఉపయోగించుకొని ఆరోగ్యపరమైన జీవితాన్ని కొనసాగించాలని సూచించారు



## ప్రతిభావంతుడైన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడుకి చేయూతనివ్వండి

జయభేరి, పరవాడ:

పరవాడ మండలం నాయుడు పాలెం పంచాయితీ గండి వారి ఊరు కు చెందిన ప్రతిభావంతుడైన యువకుడు గండి శివాజీ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ సిరీస్‌కు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా నాయుడుపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయుకుడు కూండ్రపు మధు మాట్లాడుతూ శివాజీ అంతర్జాతీయ పోటీలకు ఎంపిక అవ్వడం ఈ ప్రాంతానికి చాలా గర్వ కారణం అని ఈ పోటీల్లో పాల్గొనడానికి ప్రయాణ ఖర్చులు మరియు ఇతర అవసరాల కోసం మొత్తం అంచనా వ్యయం రూ. 1.5 లక్షలు అవసరం ఉందని అయ్యితే వారికి చేయూతనీ ఇవ్వడానికి తాను తన మిత్ర బృందం పంచాయితీ ప్రజలు కలిసి 50వేల రూపాయలు సేకరించి ఇవ్వడం జరిగిందని ఈ మొత్తం క్రీడాకారుడుకి గ్రామం నుంచి అందిస్తున్న చేయూతని అన్నారు. ఈ రోజు మనం అందిస్తున్న చేయూత రేపు అతని జీవితాన్ని దేశ ప్రతిష్టను పెంచుతుందని అలాగే గ్రామీణ క్రీడలకు,క్రీడాకారులకి గ్రామం,జిల్లా,రాష్ట్రం నుంచి అందరి సహకారం ఉండాలని అప్పుడే గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు.

## కులాడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్థంభం

■ ఫిర్యాదు చేసిన పట్టించుకొని స్థానిక విద్యుత్ అధికారులు



జయభేరి, పరవాడ:

మండల కేంద్రం అయ్యిన పరవాడలో సినిమా హల్ జంక్షన్ బండారు వారి చేలో ఉన్న విద్యుత్ స్థంభం రేపో మాపో కులాడానికి సిద్ధంగా ఉంది.దీనిపై స్థానిక సెక్షన్ కార్యాలయంలో అధికారులకి,సిబ్బందికి స్థానిక నివాసం ఉంటున్న వారు ఫిర్యాదు చేసిన నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్కడి అధికారులు,సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్థానిక విద్యుత్ సిబ్బందిని సంప్రదించగా సెక్షన్ కార్యాలయంలో ఫిర్యాదుతో పాటు స్థంభం మరమ్మతులకు కోసం కొంత నగదు ఏపీఈపిడిసిఎల్ వారికి జమ చెయ్యాలని అప్పుడే చర్యలు ఉంటాయని చెప్పుతుండడంతో ప్రజలు కొరకు ఉన్న ప్రభుత్వ సంస్థలో ప్రజల ప్రాణాలకి నష్టం వాటిల్లే పనులపై చర్యలు తీసుకోవాలంటే ప్రజలే తిరిగి రుసం చెల్లించి అధికారులుచే చర్యలు చేపట్టుకోవాలా అని ఇది ఎక్కడ నిబంధన అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న స్థంభం ఎప్పుడు పడిపోతుందోనని తెలియక రోజు భయం భయంగా ఉండవల్సి వస్తుందని అక్కడి ప్రజలు వాపోతున్నారు.దీనిపై ఇప్పటికయినా విద్యుత్ అధికారులు,పంచాయతీ అధికారులు దీనిపై దృష్టిసారించి పై అధికారులుతో చర్చించి తమ సమస్యకు పరిస్కారం చూపాలని స్థానిక ప్రజానీకం కోరుతున్నారు.

## కరపత్రంల ఆవిష్కరణ



జయభేరి, చింతపల్లి :

చింతపల్లి రెండవ షిరిడిగా పేరుగాంచిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో అధ్యక్షులు మంచి కంటి ధనంజయ కరపత్రం రిలీజ్ చేసినారు. వారు మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా మూడు రోజుల వేడుక మహోత్సవాలు నిర్వహించబడును కార్యక్రమాల వివరాలు తెలియజేసినారు కార్యక్రమాల వివరాలు ముక్కోటి ఏకాదశి 30.12.25 ఉదయం గోపూజ ఆలయ పరివార దేవతల దర్శనం యాగశాల ప్రవేశం విగ్నేశ్వర పూజ పుణ్యవచనం మన్య పశుపాత హోమం విష్ణు సహస్రనామం పారాయణం భగవద్గీత పారాయణం అభిషేకాలు గోమాతలకు హారతి మధ్యాహ్నం ,108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం ఉంటుందని తెలియజేసినారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## తిరుమలలో భక్తుల తోపులాట

జయభేరి, తిరుమల:

తిరుమలలో భక్తుల మధ్య తోపులాట జరిగింది. అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద క్యూలైన్ లో శ్రీవారి దర్శన టికెట్ల కోసం భక్తులు బారులు తీరారు. ఈ క్రమంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో ఒకరినొకరు తోసుకున్నారు. పోటీపడుతున్న భక్తులను నియంత్రించలేక భద్రతా సిబ్బంది ఇబ్బందిపడ్డారు. దీంతో పోలీసులు వారిని అదుపుచేసే ప్రయత్నం చేశారు. ఒకరిద్దరు భక్తులు తోపులాటలో కిందపడిపోయారు. టికెట్ల వద్ద తోపులాట జరగకుండా కనీస ఏర్పాట్లు చేయలేదు అంటూ భక్తులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల తాకిడి పెరిగితే టికెట్ కౌంటర్ల సంఖ్యను పెంచలేరా అని ప్రశ్నించారు. వీఐపీలకే కాకుండా సామన్య భక్తులకు సైతం అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే ఏపీలో ఇప్పటికే పలు ఆలయాల్లో భక్తుల తొక్కిసలాట కారణంగా ప్రమాదంలో చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. దీంతో అలాంటి ఘటనలు పునరావృతం అవ్వకుండా ఉండేలా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుంది.

# మనుస్మృతి ప్రతులను తగలబెట్టిన మాల మహానాడు నాయకులు





జయభేరి, దేవరకొండ :

మాల మహానాడు ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మనుస్మృతి ప్రతులను మాల మహానాడు నాయకులు తగలబెట్టారు ఈ కార్యక్రమంలో బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి మాట్లాడుతూ.. భారతదేశ సామాజిక చరిత్రను మనుస్మృతి దహనం పూర్వం, తర్వాతి కాలంగా విభజించవచ్చు అని 1927 డిసెంబర్ 25న మహారాష్ట్రలోని మహద్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వేలాది మంది అనుచరుల తో మనుస్మృతిని దహనం చేశారు అని ఇది కేవలం ఒక పుస్తకాన్ని తగులబెట్టిన ఘటన కాదు; వేల ఏళ్లుగా అణచివేతకు గురవుతున్న వర్గాల ఆత్మగౌరవ ప్రతీక. మానవ హక్కుల కోసం సాగిన ఒక చారిత్రాత్మక ధిక్కార స్వరం.

### చవదార్ చెరువు పోరాటం

1927 మార్చిలో మహద్‌లోని చవదార్ చెరువు నీటిని అంటరానివారు తాగే హక్కు కోసం అంబేద్కర్ సత్యాగ్రహం చేశారు. మున్సిపాలిటీ తీర్మానం ఉన్నప్పటికీ, అంటరానివారు నీటిని ముట్టుకున్నారని అగ్రవర్ణ ఉన్మాదులు వారిపై దాడి చేసి, ఆ చెరువును 108 గండాల పంచగవ్యంతో శుద్ధి చేశారు. ఈ చర్య అంబేద్కర్‌ను తీవ్రంగా ఆలోచింపజేసింది. అని మనుషులు తాగే నీటిని జంతువులు తాగొచ్చు కానీ, తోటి మనుషులు తాగితే అపవిత్రం అవుతుందనే అమానవీయ ఆలోచన వెనుక ఉన్న మూలాలను ఆయన అన్వేషించారు. ఆ వివక్షకు మూలమే మనుస్మృతిఅని అంబేద్కర్ గుర్తించారని అన్నారు. అంబేద్కర్ ఈ నిర్ణయాన్ని కేవలం ఆవేశంతో తీసుకోలేదు. మనుస్మృతిలోని అమానవీయ సూత్రాలు సమాజ పురోగతికి ఎలా అడ్డుపడుతున్నాయో ఆయన సోదాహరణంగా వివరించారని అన్నారు. జన్మత అసమానత మనిషి హోదాను ప్రతిభను బట్టి కాకుండా, పుట్టుకను బట్టి,కుల వ్యవస్థ నిర్ణయించే సూత్రాన్ని మనుస్మృతి ప్రబోధించింది.

స్త్రీల అణచివేత: న స్త్రీ స్వాతంత్ర్యమర్హతి (స్త్రీ స్వాతంత్ర్యానికి అర్హురాలు కాదు అంటూ మహిళలను పురుషుడి అదుపులోనే ఉండాలని శాసించింది. వారికి ఆస్తి, విద్యా హక్కులను నిరాకరించింది. అని అదేవిధంగా శూద్రులపై ఆంక్షలు సమాజంలో అత్యధిక సంఖ్యాకులైన శూద్రులు విద్యకు, సంపదకు దూరంగా ఉండాలని, వారు కేవలం సేవ చేయడానికే పరిమితం కావాలని ఆంక్షలు విధించింది అన్యాయమైన చట్టాలు ఒకే నేరానికి కులాన్ని బట్టి శిక్షలు మారే విచక్షణాపూరిత న్యాయాన్ని మనుస్మృతి సమర్థించినందువలన

### ఫ్రెంచ్ విప్లవంతో పోలిక సామాజిక స్వాతంత్ర్య దినోత్సవం

అంబేద్కర్ ఈ ఘటనను 1789 నాటి ఫ్రెంచ్ విప్లవంతో పోల్చారు. ఫ్రెంచ్ విప్లవం యూరప్‌లో రాచరికాన్ని, మతపరమైన అణచివేతను అంతం చేసి ఎలాగైతే సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం తెచ్చిందో, మనుస్మృతి దహనం కూడా భారతదేశంలో కుల వ్యవస్థ అంతానికి పునాది కావాలని ఆయన ఆకాంక్షించారు. అందుకే ఈ రోజును ఆయన సామాజిక స్వాతంత్ర్య అని అంబేద్కర్ గుర్తు చేశారన్నారు

### ఆధునిక భారతదేశంపై ప్రభావం

మనుస్మృతి దహనం అనేది కేవలం ఒక నిరసన కాదు, అది భారత రాజ్యాంగ రచనకు పునాది రాయి. అని మనుస్మృతి స్థానంలో అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టారు. మనువు నిరాకరించిన ఓటు హక్కు, విద్యా హక్కు, ఆస్తి హక్కులను రాజ్యాంగం ద్వారా కుల, మత, లింగ భేదం లేకుండా అందరికీ హక్కులు కల్పించిందన్నారు. మహిళా సాధికారత కోసం హిందూ కోడ్ బిల్లు ద్వారా స్త్రీలకు ఆస్తిలో సమాన వాటా, విడాకులు తీసుకునే హక్కు కల్పించడంలో మనుస్మృతిలోని పితృస్వామ్య భావజాలాన్ని తొలగించాలనే అంబేద్కరిజం ప్రతిబింబిస్తుంది. గుర్తు చేశారు.

### డిసెంబర్ 25, 1927

మహద్‌లో జరిగిన రెండవ సత్యాగ్రహ సదస్సులో భాగంగా, డిసెంబర్ 25 రాత్రి 9 గంటలకు ఒక వేదికపై మనుస్మృతిని ఉంచారు. ఐక్యతకు నిదర్శనం ఈ కార్యక్రమానికి అంబేద్కర్‌తో పాటు ఆయన బ్రాహ్మణ మిత్రుడు గంగాధర్ నీలకంఠ సహస్రబుద్ధే మద్దతు ఇచ్చారు. ఆయన చేతుల మీదుగానే దహన కార్యక్రమం చేశారన్నారు ఇది ఒక కులంపై పోరాటం కాదు, విలువలపై పోరాటం అని నిరూపించడానికి ఇదొక గొప్ప ఉదాహరణ అని అన్నారు. అంబేద్కర్ సందేశం మనం ఇక్కడ గుమికూడింది కేవలం నీటి కోసం కాదు, మనుషులుగా మన ఉనికిని చాటుకోవడానికి అంబేద్కర్ గంభీర వాతావరణంలో ప్రకటించారు అని అన్నారు.

### నేటి తరానికి సందేశం

నేటి ఆధునిక సమాజంలో కూడా కుల వివక్ష, స్త్రీలపై దాడులు పూర్తిగా రూపుమాసిపోలేదు. అని అన్నారు మనుస్మృతి దహనం అనేది కేవలం ఒక చారిత్రక ఘట్టం కాదు, అది ఒక నిరంతర ప్రక్రియ. అమానవీయమైన ఆలోచనలను, వివక్ష చూపే భావజాలాలను మనుషుల మనసుల నుండి దహనం చేసినప్పుడే అంబేద్కర్ కలలుగన్న సమసమాజం సాధ్యమవుతుంది. డాక్టర్ అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేయడం ద్వారా భారతదేశానికి ఒక నూతన విజ్ఞాన వెలుగును అందించిందని. అది ఒక గ్రంథంపై విజయం కాదు, చీకటి యుగంపై ఆధునిక మానవ విలువల సాధించిన విజయం. ప్రతి ఏటా డిసెంబర్ 25ను మనుస్మృతి దహన దినోత్సవంగా జరుపుకోవడం అంటే, రాజ్యాంగం అందించిన స్వేచ్ఛను, సమానత్వాన్ని గౌరవించుకోవడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సల్వాది పెద్దులు, యేకుల అంబేద్కర్, గోరటి అంజి కాల గోరటి అంజి కాలే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## మానసిక వికలాంగురాలిపై అత్యాచారం

జయభేరి, మహబూబ్ నగర్, డిసెంబర్ 25 :

మహబూబ్ నగర్ జిల్లా భూత్‌పూర్ మండలంలోని ఓ గ్రామంలో మానసిక వికలాంగురాలిపై అత్యాచారం జరిగింది. కొన్ని నెలలుగా మానసిక వికలాంగురాలైన యువతిపై ఓ యువకుడు పలుమార్లు అత్యాచారం చేశాడు. కోతి కరవడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి బాధితురాలును కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. వైద్యులు అనుమానంతో పరీక్షలు చేయడంతో ఐదు నెలల గర్భవతి అని నిర్ధారణ అయ్యింది. అదే గ్రామానికి చెందిన పరమేష్ అనే వ్యక్తి బెదిరించి తనపై పలుమార్లు అత్యాచారం చేశాడని బాధితురాలు తెలిపింది. పరమేశ్‌తో పాటు మరో వ్యక్తి కూడా ఉన్నట్లు గ్రామస్థుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా గర్భం తీయించడానికి తొమ్మిది లక్షల రూపాయల బేరం కుదిరినట్లుగా సమాచారం. గతంలో మహబూబ్ నగర్ జిల్లాలోని ఓ గ్రామంలో దళిత యువతిపై హత్యాచారం మరవక ముందే మరో ఘటన వెలుగులోకి వచ్చింది.

## బాలికను అత్యాచారం చేసి అనంతరం హత్య..

■ గ్రామస్థులు నిందితుడి ఇంటిని ధ్వంసం.. పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి రాస్తారోకో.

జయభేరి, భువనేశ్వర్, డిసెంబర్ 25 :

బాలికను గ్రామ శివారులో తీసుకెళ్లి అత్యాచారం చేసి అనంతరం హత్య చేశారు. ఈ సంఘటన ఒడిశా రాష్ట్రం భద్రక్ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చాంద్ బలి ప్రాంతంలో ఓ గ్రామంలో మంగళవారం బాలిక స్కూల్‌కు వెళ్లి ఇంటికి రాలేదు. దీంతో తల్లిదండ్రులు గ్రామంలో వెతికారు. ఎక్కడా పాప కనిపించలేదు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. బుధవారం తెల్లవారుజామున గ్రామ శివారులోని ఓ తోటలో బాలిక మృతదేహం కనిపించడంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. భద్రక్ ఎస్పి మనోజ్ కుమార్ రౌత్, ఎఎస్పి అరూప్ అభిషేక్ బెహరాలు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. ప్రధాని నిందితుడిని జగత్సింగ్‌పూర్‌లో పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. దీంతో గ్రామస్థులు నిందితుడి ఇంటిని ధ్వంసం చేశారు. పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయానికి సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

■ ఐదు లక్షల సొంత నిధులుతో రహదారి నిర్మాణం చేపట్టిన ఎమ్మెల్యే పంచకర్ల

■ ఎమ్మెల్యే పంచకర్లకి ధన్యవాదములు తెలిపిన ఆలయకమిటీ



జయభేరి, పరవాడ:

పరవాడ మండలం ఈ బోనంగి గ్రామపంచాయతీ ఫార్మాసిటీ కాలనీ ఆనుకొని ఉన్న సంజీవ పర్వతం పై కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ భూ సమేత శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయమునకు సిసి రోడ్డు నిర్మాణం కొరకు గురువారం జనసేనపార్టీ మండల ఇంచార్జి పంచకర్ల ప్రసాదరావు చేతులమీదుగా సి సి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ ఆలయ రోడ్డు నిర్మాణం కొరకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తమ సొంత నిధులు ఐదు లక్షల రూపాయలు వెచ్చిస్తూ రహదారి నిర్మాణం చేపట్టడం ఆ వెంకటేశ్వర స్వామి పై ఉన్న భక్తికి నిదర్శనం అని ఇది ప్రతి జనసేన కార్యకర్త తమ నాయకుడిని చూసి చాలా గర్వించదగ్గ విషయం అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైలా జగన్నాథరావు,మాజీ ఎంపీపీ సభ్యులు మాసవరపు అప్పలనాయుడు, మాజీ మండల అధ్యక్షులు వియ్యపు చిన్నా , జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాస్ కాసులు,గొర్లివానిపాలెం ఎంపిటీసీ గొర్లె ఎరుకునాయుడు ,రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, సీనియర్ నాయకుడు బొద్ధపు రమణ, మాజీ సర్పంచ్ అట్టా సన్యాసి అప్పారావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మరియు ఆలయ కమిటీ చైర్మన్ బుగిడి రామ గోవిందరావు, మండల ఉపాధ్యక్షులు వెన్నెల నర్సింగ్ రావు,నాయుడు పాలెం ఎంపిటీసీ కూండ్రపు శ్రీరామ్మూర్తిగ,పైల రామచంద్రరావు,వెన్నెల నరసింహారావు, మేడిశెట్టి బాలాజీ నాయుడు, పెద్దిశెట్టి సత్యరావు ,పావని,ఈ బోనింగి వైస్ సర్పంచ్ వెంకటరావు, వార్డు మెంబర్లు మేడిశెట్టి అప్పారావు, చందక గోవింద,పోలిరెడ్డి దేముడు, ఆలయ కమిటీ మెంబర్లు, ఉమ్మడి ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బంజారా కాలనీ షాలోమ్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని బంజారా కాలనీ షాలోమ్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగినాయి. పాస్టర్ అననియా ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగను చర్చి సభ్యులతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ క్రీస్తు ఈ లోకానికి సర్వ మానవాళి పాప రక్షణకు దివి నుండి భూమికి దిగివచ్చి సత్యం, మార్గం, జీవం అని చాటి చెప్పినారు. అనంతరం ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని క్రిస్మస్ కేకును క్రైస్తవ భక్తుల తోటి కలిసి కట్ చేసినారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరిగేటటువంటి అతిపెద్ద పండుగ అని అందరూ సుఖశాంతులతో, శాంతి సమాదానంతో ఆ యేసు క్రీస్తు దయవల్ల అందరూ ఆయురారోగ్యాలతో మంచిగా ఉండాలని కోరారు. డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ భాష నాయక్, రెడ్డి కోటేశ్వరరావు, ఎండి అబ్దుల్ కలాం, క్రైస్తవ భక్తులు, పిల్లలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఆ చిన్న సినిమా కోసం రంగంలోకి మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్..


టాలీవుడ్‌లో ఒక స్టార్ హీరో మద్దతు ఉందంటే ఆ సినిమా రేంజ్ ఒక్కసారిగా మారిపోతుంది. ముఖ్యంగా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆ మాస్ హీరో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారంటే, ఆ కథలో ఏదో ఒక ప్రత్యేకత ఉండే ఉంటుంది. వరుస పెట్టి భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెడుతున్న ఆ స్టార్ నటుడు, తాజాగా ఒక చిన్న సినిమాను భుజాన వేసుకున్నారు. తన బిజీ షెడ్యూల్ నుంచి సమయం కేటాయించి ఆ చిత్రానికి సంబంధించిన ఒక కీలక అప్‌డేట్‌ను విడుదల చేశారు. కేవలం స్టార్ సినిమాలే కాదు, కంటెంట్ ఉన్న చిన్న సినిమాలను కూడా ప్రోత్సహించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని మరోసారి నిరూపించారు. ఇంతకీ ఆ స్టార్ హీరో ఎవరు? ఆయన సపోర్ట్ చేస్తున్న ఆ క్రేజీ మూవీ ఏంటి? సినిమా రంగంలో ఎంతటి వారికైనా సరే ఒక మంచి కథ కనిపిస్తే దానిని అప్రిషియేట్ చేయకుండా ఉండలేరు. సదరు స్టార్ హీరో కూడా సరిగ్గా ఇదే చేశారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో ఎంతో ఎమోషనల్‌గా 'ఛాంపియన్' చిత్రానికి తన వంతుగా ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సినిమా వెనుక ఆ స్టార్ హీరోకు అత్యంత సన్నిహితులు ఉన్నారని సమాచారం. అందుకే తన మిత్రుల కోరిక మేరకు ఆయన ఈ సినిమా ప్రమోషన్లలో పాలుపంచుకున్నారు. కష్టపడి పని చేసే కొత్త తరాన్ని ప్రోత్సహించడం ఆ హీరోకు మొదటి నుంచి ఉన్న అలవాటు. తన సహకారంతో ఒక చిన్న సినిమాకు పెద్ద గుర్తింపు తీసుకొచ్చిన ఆ స్టార్ హీరో మరెవరో కాదు.. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్! టాలీవుడ్ సీనియర్ హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ మేక హీరోగా వచ్చిన ఛాంపియన్ సినిమాకు ఎన్టీఆర్ తన మద్దతు ప్రకటించారు. "నా స్టూడెంట్ నంబర్ 1 నుంచి ఇప్పుడు వస్తున్న ఛాంపియన్ సినిమా వరకు.. స్వప్న సినిమా కొత్త గొంతుకలను ప్రోత్సహిస్తూనే ఉంది. వాళ్ళు చేసే ప్రతి సినిమా వెనుక సినిమాపై వారికున్న అమితమైన ప్రేమ కనిపిస్తూనే ఉంటుంది. స్వప్న దత్ నాకు ఎప్పుడూ అండగా ఉంటుంది. నేను కూడా స్వప్న టీమ్‌కు ఎప్పుడూ సపోర్ట్ గా ఉంటూనే ఉంటాను. రోషన్, అనస్వర రాజన్, ప్రదీప్ అద్వైతంకు ఆల్ ది బెస్ట్. 2025 ముగింపులో ఒక మెమరబుల్ హిట్ గా ఈ సినిమా నిలువాలని ఆశిస్తున్నట్లు" ఎన్టీఆర్ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. దీంతో ఆయన చేసిన ఈ పోస్ట్ కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఛాంపియన్ సినిమా డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా రిలీజ్ అయ్యి పాజిటివ్ రెస్పాన్స్ దక్కించుకుంటోంది. ఇక ఎన్టీఆర్ సినిమాల విషయానికి వస్తే, ప్రస్తుతం ఆయన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తో డ్రాగన్ సినిమా చేస్తున్నారు. ఇంటర్నేషనల్ లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# హస్తిన నుంచి ప్యాకప్



పాజిటివ్ బజ్ ఓ రేంజ్‌లో ఉన్న పానిండియా సినిమా 'పెద్ది'. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ తుదిదశకు చేరుకున్నది. ఇటీవల ఢిల్లీలో మొదలైన తాజా షెడ్యూల్ విజయవంతంగా పూర్తయిందని చిత్ర సినిమాటోగ్రాఫర్ రత్నవేల్ తన సోషల్‌మీడియా ద్వారా తెలియజేశారు. పొయెటిక్ ఫీల్‌తో ఉన్న సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో తాము తీసినట్లు రత్నవేల్ ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. రామ్‌చరణ్ ఎప్పటిలాగే బెస్ట్ ఇచ్చారంటూ, బుచ్చిబాబుతోపాటు తాను ఉన్న పిక్స్‌ని రత్నవేల్ షేర్ చేశారు. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్ కీలక పాత్రను పోషిస్తున్న విషయం తెలిసిందే. జగపతిబాబు, దివ్యేందు శర్మ, వి.జి.చంద్రశేఖర్ ఇతర పాత్రధారులు. ఈ సినిమాకు సంగీతం: ఎ.ఆర్.రెహమాన్, నిర్మాత: వెంకటసతీశ్ కిలారు, సమర్పణ: మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్, నిర్మాణం: వృద్ధి సినిమాస్.

# కావ్య సైలెంట్ అయ్యిందా..?



చాలా మంది స్టార్ హీరోల సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది కావ్య కళ్యాణ్ రామ్. ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. మసూద సినిమాతో హీరోయిన్ గా మారింది. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది కావ్య కళ్యాణ్ రామ్. మసూద సినిమాలో ఆమె రోల్ పెద్దగా ఉండదు. ఆతర్వాత బలగం సినిమాతో ఒక్కసారిగా ఆమె పేరు మారుమ్రోగింది. బలగం సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో కావ్య చాలా మంది ఫేవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. ఆతర్వాత ఉస్తాద్ అనే సినిమా చేసింది. శ్రీ సింహ నటించిన ఉస్తాద్ సినిమా డిజాస్టర్ అయ్యింది. అసలు ఆ సినిమా వచ్చి పోయింది కూడా చాలా మందికి తెలియదు. ఆ సినిమా తర్వాత కావ్య సైలెంట్ అయ్యింది. ఆఫర్స్ రావడం లేదో లేక ఆమే సినిమాలు కావాలని గ్యాప్ ఇచ్చిందో తెలియదు కానీ సినిమాలకు దూరంగా ఉంటుంది. సినిమాలకు దూరంగా ఉంటున్న సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడు చాల యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ అమ్మడు కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోలై ఇప్పుడు వైరల్ గా మారాయి.

# అందానికి ఆధార్ కార్డు ఈ అమ్మడు..



ఈ అమ్మడు గుర్తుందా..?

ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు అంతగా గుర్తు లేదు. కానీ మెగాస్టార్ చిరంజీవి నటించిన జై చిరంజీవ మూవీ చైల్డ్ ఆర్టిస్ట్ అంటే మాత్రం ఠక్కున గుర్తుపట్టేస్తారు. తెలుగులో అనేక సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించింది శ్రియ శర్మ. నువ్వు నేను ప్రేమ సినిమాలో సూర్య, జ్యోతిక కూతురిగానూ కనిపించింది. ఆ తర్వాత పలు సినిమాల్లో బాల నటిగా అలరించిన శ్రియా శర్మ.. నిర్మలా కాన్వెంట్ సినిమాతో కథానాయికగా పరిచయమయ్యింది. శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా నటించిన నిర్మల కాన్వెంట్ మూవీలో హీరోయిన్‌గా కనిపించింది. అక్కినేని నాగార్జున నిర్మించిన ఈ సినిమాకు అప్పట్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. రోషన్ ఇప్పుడు హీరోగా వరుసగా సినిమాలు చేస్తున్నాడు. కానీ శ్రియ పెద్దగా సినిమాలు చేయలేదు.

నిర్మలా కాన్వెంట్ తర్వాత గాయకుడు అనే సినిమాలో కథానాయికగా అలరించింది. కానీ సడెన్ గా సినిమాలకు దూరమయ్యింది. కానీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తుంది. ప్రస్తుతం శ్రియ శర్మకు సంబంధించిన ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి. తాజాగా శ్రియా శర్మ న్యూలుక్స్ చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్. ఒకప్పుడు సనజాజి తీగల ఉన్న శ్రియ శర్మ.. ఇప్పుడు గుర్తుపట్టడానికి వీలులేకుండా బొద్దుగా మారిపోయింది. బాలనటిగా తన నటనతో మెప్పించిన శ్రియ శర్మ.. నేషనల్ అవార్డ్ అందుకుంది. ప్రస్తుతం లా కంప్లీట్ చేసిన శ్రియ శర్మ ప్రాక్టీస్ చేస్తుంది. సినిమాలకు దూరంగా ఉంటున్న శ్రియా శర్మ.. ప్రస్తుతం లాయర్ వృత్తిపైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శ్రియా శర్మ లేటేస్ట్ ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న ఈ చిన్నది. నెట్టింట క్రేజీ ఫోటోలు పంచుకుంటుంది. ఈ అమ్మడి ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# రజనీకాంత్ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో..



దక్షిణాది సినిమా సత్తాను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన సినిమాల్లో 'జైలర్' ఒకటి. సూపర్ స్టార్ రజనీకాంత్ మార్క్ మాస్ ఎలిమెంట్స్, నెల్సన్ దిలీప్ కుమార్ టేకింగ్ తో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించింది. ఆ సినిమాలో శివరాజ్ కుమార్, మోహన్ లాల్ వంటి దిగ్గజ నటుల మెరుపులు సినిమా స్థాయిని పెంచేశాయి. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్ గా రాబోతున్న 'జైలర్ 2' గురించి ఒక అదిరిపోయే వార్త సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ సీక్వెల్ లో బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్ చేయబోతున్నారట. ఈ భారీ మల్టీస్టారర్ గురించి ఒక సీనియర్ నటుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ట్రేడ్ వర్గాల్లో సెన్సేషన్ గా మారాయి. జైలర్ మొదటి భాగంలో ఇతర భాషల స్టార్ హీరోలైన శివరాజ్‌కుమార్ , మోహన్‌లాల్ ను ఎలాగైతే ఎఫెక్టివ్ గా చూపించారో, పార్ట్ 2 కోసం అంతకంటే భారీ ప్లాన్ సిద్ధం చేశారు నెల్సన్. షారుఖ్ ఖాన్ వంటి గ్లోబల్ స్టార్ రజనీకాంత్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం అంటే అది కేవలం సినిమా మాత్రమే కాదు, బాక్సాఫీస్ దగ్గర ఒక ప్రభంజనం అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. సదరు సీనియర్ నటుడు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. జైలర్ 2లో షారుఖ్ ఖాన్ పాత్ర ఎంతో కీలకంగా ఉండబోతోందని, ఇప్పటికే దీనికి సంబంధించిన చర్చలు ముగిశాయని హింట్ ఇచ్చారు. ఈ వార్త బయటకు వచ్చినప్పటి నుంచి అటు రజనీ ఫ్యాన్స్, ఇటు షారుఖ్ ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

కేవలం షారుఖ్ ఖాన్ మాత్రమే కాకుండా, ఈ సినిమాలో బాలీవుడ్ నుంచి మరికొంతమంది ప్రముఖ నటులు కూడా కనిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. రజనీకాంత్ పోషించిన ముత్తువేల్ పాండియన్ పాత్ర చుట్టూ ఈసారి కథ మరింత గంభీరంగా, అంతర్జాతీయ నేపథ్యంలో సాగనుందని సమాచారం. నెల్సన్ దిలీప్ కుమార్ ఇప్పటికే స్క్రిప్ట్ పనులను పూర్తి చేశారని, త్వరలోనే ఈ సినిమా షూటింగ్ పట్టాలెక్కనుందని తెలుస్తోంది. అజిత్ తో సినిమా పూర్తి చేసిన తర్వాత రజనీకాంత్ పూర్తి స్థాయిలో జైలర్ 2 పైనే దృష్టి పెట్టనున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్ కుదిరితే ఇండియన్ సినిమా రికార్డులన్నీ తిరగరాయడం ఖాయం. ఒకవైపు తలైవా మాస్ ఇమేజ్, మరోవైపు కింగ్ ఖాన్ చరిష్మా ఒకే ఫ్రేమ్‌లో చూడటం ప్రేక్షకులకు కనువిందుగా ఉంటుంది. ఈ సెన్సేషనల్ అప్‌డేట్‌ను బయటపెట్టిన ఆ నటుడు మరెవరో కాదు.. బాలీవుడ్ డిస్కో కింగ్ మిథున్ చక్రవర్తి! ఆయన కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలో 'రావన్' సినిమాలో రజనీకాంత్ ఒక చిన్న పాత్రలో మెరిశారు, ఇప్పుడు షారుఖ్ ఖాన్ రజనీ సినిమాలో కనిపించబోతుండటం విశేషం. ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగిపోయాయి. మొత్తానికి జైలర్ 2 తో బాక్సాఫీస్ వద్ద మరోసారి మ్యాజిక్ రిపీట్ అవ్వడం గ్యారెంటీ అనిపిస్తోంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**